నిర్మల్ మున్సిపాలిటీకి నిధులు

నిర్మల్ అర్బన్, మార్చి 15: నిర్మల్ పురపాలక సంఘానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.1.10 కోట్లు మంజూరయ్యాయని నిర్మల్ మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు తెలిపారు. నిర్మల్ పట్టణంలోని 42 వార్డుల్లో తాగునీరు, శానిటేషన్ సరఫరా, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులను ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పట్టణ ప్రజలకు తాగునీరు, ఇతర ఇబ్బందులు దూరం కానున్నాయి. ఖానాపూర్ మున్సిపాలిటీకి కూడా రూ.36 లక్షల నిధులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ టీ మనోహర్ తెలిపారు.

పోషకాహారం తీసుకోవాలి

భైంసాటౌన్, మార్చి 19: క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకుంటే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పెండ్‌పెల్లి అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. గ్రామంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకుంటే, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం రోజూ తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు యశోద, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆహారం పై శ్రద్ధ అవసరం

విట్టాపూర్‌లో హాజరైన మహిళలు, చిన్నారులు

కుంటాల, మార్చి 19: సంపూర్ణ పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీవిశారద సూచించారు. మండలంలోని విట్టాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు మంగళవారం నిర్వహించారు. దీంట్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, బాలికలతో సమావేశం నిర్వహించి సమతుల్య ఆహారం, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు సురేఖ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు

ఖానాపూర్, మార్చి 19: పట్టణంలోని శాంతినగర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం 9వ వార్షికోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నిమ్మగడ్డ నాగరాజు శర్మ, శ్రీమాన్ చక్రపాణి నరసింహ మూర్తి, శరత్ చంద్రశర్మ ఆధ్వర్యంలో భక్తులతో కలుశ పూజ, పుణ్యాహవాచనం, శాంతి హోమం, పూర్ణాహుతి, ఆలయ దిగ్బలి, పంచామృతాభిషేకం చేయించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు, భక్తులు, కతులాపురం వంశస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు

తర్లపాడులో వెలిసిన అగ్గి మల్లన్న స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. వేద పండితులు మామిడిపెల్లి హరీశ్ కుమారాచారి, మాధవాచారి, వెంకటాచారి భక్తులతో మూల మంత్ర నవగ్రహ హోమం, పంచామృతాభిషేకం చేయించారు. భక్తులు పాల్గొన్నారు.

దవాఖాన పూర్తయ్యేదెన్నడో..?

- ముందుకు సాగని నిర్మాణ పనులు
- గత ప్రభుత్వ హయాంలో రూ. 8 కోట్లతో 30 పడకల హాస్పిటల్ మంజూరు
- పిల్లర్ల వద్ద అర్ధాంతరంగా నిలిచిన నిర్మాణం
- వెంటనే పూర్తి చేయాలని ప్రజల డిమాండ్

ముధోల్, మార్చి 19 : మండలంలో గతేడాది ప్రారంభించిన దవాఖాన పనులు పిల్లర్ల వరకే పరిమితమయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు ప్రస్తుత ప్రభుత్వం మారడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో తానూర్, ముధోల్, బాసర మండలాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముధోల్ మండల కేంద్రంలో బాసర– భైంసా రహదారి పక్కన రూ. 8 కోట్లతో 30 పడకల దవాఖాన కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై గ్రామస్తులు అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పోయింది. దీంతో దవాఖాన నిర్మాణం ఇప్పట్లో పూర్తవుతుందో లేదోనని మండల వాసులు ఆందోళన చెందుతున్నారు. ఆధునిక హంగులతో దవాఖాన నిర్మాణం పూర్తయితే వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోతుందని ఆశపడ్డ మండల వాసులకు నిరాశే ఎదురవుతున్నది.

ముధోల్ పిల్లర్ల దశలోనే ఉన్న దవాఖాన భవననిర్మాణ పనులు

పాత దవాఖానాలో సౌకర్యాలు లేక ఇబ్బందులు

ముధోల్‌లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ దవాఖాన శిథిలావస్థకు చేరుకుంది. రోగులకు కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఎక్స్‌రే, ల్యాబ్, తదితర సౌకర్యాలు లేని కారణంగా దవాఖానకు వచ్చే రోగులు రోజు రోజుకూ తగ్గిపోతున్నారు. గతంలో మూడు మండలాలకు పెద్దదిక్కైన దవాఖాన, సౌకర్యాలు లేని కారణంగా పనికి రాకుండా పోయింది. కొత్త దవాఖాన భవన నిర్మాణం పూర్తయితే పూర్వవైభవం తిరిగి వస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పాలకుల పట్టింపులేని తనంతో, ప్రజల అవస్థలు వినే నాథుడే కరువయ్యాడు. దీంతో ఏ చిన్న రోగమైనా ప్రజలు భైంసా ఏరియా దవాఖాన, నిజామాబాద్, భైంసాలోని ప్రైవేటు దవాఖానల్లో వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారు. ప్రైవేట్ కు వెళ్తే జేబులు ఖాళీ అవుతున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు దవాఖాన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

వేగంగా పూర్తి చేయాలి

ముధోల్‌లో కొత్తగా నిర్మిస్తున్న దవాఖాన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. దవాఖాన నిర్మాణం పూర్తయితే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం దొరుకుతుంది. ప్రజల కష్టాలు తీరుతాయి.

-పోతన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ, ముధోల్

పేదలకు కష్టాలు తప్పుతాయి

ముధోల్‌లో నిర్మిస్తున్న దవాఖానను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తే పేదల కష్టాలు తొలుగుతాయి. ప్రస్తుతం వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం ఆలోచించి పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

-చిన్నయ్య, బ్రహ్మణ్‌గాం

నిర్మాణ దశలో పగుళ్లు తేలిన భవనాన్ని చూపిస్తున్న స్థానికులు

నాసిరకం పనులతో 'అంగన్‌వాడీ'

- నిర్మాణ దశలోనే పెచ్చులూడుతున్న భవనం
- నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- అధికారులు పర్యవేక్షించడంలేదని గ్రామస్తుల ఆరోపణ

పెంబి, మార్చి 19: మండలంలోని గుమ్మెన గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం పనులు కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మిస్తున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణ దశలోనే భవనంలో పగళ్లు ఏర్పడి, పెచ్చులూడున్నాయని తెలిపారు. వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదని చెప్పారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణాలోపంతోనే కాంట్రాక్టర్ నాణ్యతాప్రమాణాలు పాటించడంలేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎట్టకేలకు పెయింటింగ్ పనులు

'నమస్తే' కథనానికి స్పందన

దస్తురాబాద్,మార్చి 19 : మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనం పనులు పూర్తయినా, ఇప్పటివరకు పెయింటింగ్ వేయకపోవడంతో ప్రారంభించలేదు. 'పాఠశాల బిల్డింగ్ ప్రారంభమెప్పుడో' అనే కథనం ఇటీవల నమస్తే తెలంగాణలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు సదరు కాంట్రాక్టర్‌తో పెయింటింగ్ పనులు ప్రారంభించారు. ఈ పాఠశాల భవనాన్ని మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ. కోటీ 10 లక్షలతో నిర్మించారు. ప్రస్తుతం డైనింగ్‌హాల్‌కి కలర్ వేయడం పూర్తి కాగా, పాఠశాల భవనానికి రంగులు వేస్తున్నారు. వారం రోజుల్లో రంలు వేయడం పూర్తవుతుందని, పది రోజుల్లో పాఠశాల భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఏఈ లవకుమార్ తెలిపారు. ఎట్టకేలకు రంగులు వేసే పనులు ప్రారంభించడంతో పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

బిల్డింగ్‌కు రంగులు వేస్తున్న పెయింటర్లు

నేడు విగ్రహ ప్రతిష్ఠాపణ

దిలావర్‌పూర్, మార్చి 19: మండలంలోని గుండంపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపణ బుధవారం నిర్వహించనున్నారు. రెండో రోజు పండితులు సంజయ్ శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. పలు పూజా కార్యక్రమాలు జరిపించారు. బుధవారం నిర్వహించే ప్రతిష్ఠాపణోత్సవానికి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు చేశారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

'పది' పరీక్షా కేంద్రాల తనిఖీ

నిర్మల్ అర్బన్, మార్చి 19: జిల్లా కేంద్రంలోని జుమ్మెరాత్‌పేట్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని సీసీ కెమెరాల పనితీరు, విద్యార్థులకు కల్పించిన వసతులు పరిశీలించారు. కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపాలని సూచించారు. నిర్మల్

16 మంది గైర్హాజరు

నిర్మల్ జిల్లాలోని 47 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన పదోతరగతి పరీక్షకు 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8909 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవాల్సి ఉండగా, 8893 మంది హాజరైనట్లు చెప్పారు.

కుమ్మరి సంఘ భవనం పరిశీలన

సారంగాపూర్, మార్చి 19: మండలంలోని జామ్ పెద్దూర్‌లో కుమ్మరి సంఘ భవనాన్ని మంగవారం జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి సందర్శించారు. సంఘ భవనం పనులు ఎందుకు నిలిచి పోయాయని సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత మూలంగా ఉందనడంతో, జడ్పీటీసీ నిధులు రూ. 5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. నాయకులు దశరథ రాజేశ్వర్, వడ్డేపల్లి రాజు, పవన్, మహేందర్, లస్మన్న, మహేశ్, సభ్యులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలు

భైంసా, మార్చి 19 : భైంసాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుమలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఐదో తరగతి ఎస్టీ ఒకటి, 8వ తరగతిలో ఎస్సీ ఒకటి, ఎస్టీ ఒకటి, మైనార్టీ ఒకటి, 9వ తరగతిలో జనరల్ ఒకటి ఖాళీగా ఉన్నాయని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలి

మందపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

పెంబి, మార్చి 19: జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో విజయలక్ష్మి కూలీలకు సూచించారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి పని ప్రదేశంలో పర్యటించి, కూలీలతో మాట్లాడారు. ఆనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉదయం పూటే ఉపాధి పనులను ముగించాలన్నారు. నర్సరీల్లో వందశాతం మొక్కలను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఏపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
ఉచిత శిక్షణ-ఉపాధి
jobs Apply Now!
★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహింద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఉత్తమ సేవలందించినప్పుడే సంఘాలకు గుర్తింపు

- జిల్లా విద్యుత్‌శాఖ అధికారి జయవంత్‌రావు చౌహాన్

నిర్మల్ టౌన్, మార్చి 19: విద్యుత్‌శాఖలో ఉద్యోగుల సంఘంగా మంచి గుర్తింపు పొందిన వాటిలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) ఒక్కటని జిల్లా విద్యుత్‌శాఖ అధికారి జయవంత్‌రావు చౌహాన్ అన్నారు. పట్టణంలోని మయూరి ఇన్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన విద్యుత్ ఉద్యోగుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో విద్యుత్ పరంగా ఏ సమస్య వచ్చినా ఈ సంఘం ఆ సమస్యను పరిష్కరించి విద్యుత్ వినియోగదారులకు మంచి సేవలు అందించిందని తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సంఘం(1104) ఉద్యోగుల సంక్షేమానికి పాటు పడుతున్నదని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి విన్నవిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా, డీఈ నాగరాజు, సంఘం జిల్లా నాయకులు పోచయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సన్మానిస్తున్న ఉద్యోగులు

తనిఖీలు చేస్తున్న అధికారులు

సరిహద్దులో విస్తృత తనిఖీలు

ఖానాపూర్, మార్చి 19: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఖానాపూర్ నియోజకవర్గంలో పోలీసులు, రెవెన్యూ ఉన్నతాధికారులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా సరిహద్దులోని బాదనకుర్తి చెక్ పోస్టు వద్ద వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, సరైన పత్రాలు లేకుండా రూ. 50 వేలకు పైగా నగదును కలిగి ఉండొద్దని సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్ఐ రాజేశ్వర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీవో

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీవో

దస్తురాబాద్,మార్చి 19 : మండలంలోని రేవోజిపేట, గొడిసెర్యాల గొండు గూడెం,తదితర గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎంపీవో అనిల్ కుమార్ తనిఖీ చేశారు. వసతులను పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ఇబ్బంది లేకుండా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుట్టాపూర్ గ్రామంలో పారిశుధ్య పనులు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు గోవర్ధన్, రామకృష్ణ, మల్లేశ్, ఉపాధ్యాయుడు మహేశ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

దిలావర్‌పూర్, మార్చి 19: విద్యార్థులు ఇష్టపడి చదవాలని తహసీల్దార్ స్వాతి సూచించారు. న్యూ లోలం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. గ్రామంలో రూ. కోటీ 7 లక్షలతో చేపట్టిన మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గ్రామంలోని హరితహారం నర్సరీని పరిశీలించి, మొక్కల రక్షణ కు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు ఎండి పోకుండా నీరందించాలని, వాటి రక్షణ కోసం గ్రీన్ నెట్స్ వేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆర్ఐ సంతోష్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందుల మహేశ్, నాయకులు మంద మల్లేశ్ తదితరులున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

తిమ్మాపూర్‌లోకాలువలను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాసులు

భైంసాటౌన్, మార్చి19: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీపీవో శ్రీనివాసులు తిమ్మాపూర్ కార్యదర్శి ప్రియాంకకు సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జీపీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని మురుగు కాలువలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట కారోబార్ పోతన్న, ఎంపీటీసీ అశోక్, తదితరులు ఉన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

కడెం, మార్చి 19: మండలంలోని నర్సాపూర్‌కాలనీ గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు కుడిమెత అమృత్‌రావుకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ (హెచ్‌హెఎఫ్‌జీ) ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానవతావాదులు కూడా సాయం అందించేందుకు ముందుకురావాలని కోరారు. హెచ్‌హెఎఫ్‌జీ సభ్యులు వర్ధెల్లి మహేశ్, తొంటికారి మణికంఠ, మాజీ సర్పంచ్ బాదేరావు, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, తదితరులున్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం

- ఖానాపూర్ సీఐ సదారావు

ఖానాపూర్, మార్చి 19: విద్యార్థినులు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ సీఐ సదారావు అన్నారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే(బాలికల) పాఠశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై భౌతిక దాడులు జరిగినప్పుడు ఎలా స్పందించాలో వివరించారు. బాల్య వివాహంతో జీవితంలో ఇబ్బందులు తలెత్తుతాయని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్‌లైన్ ద్వారా పరిచయాలు పెంచుకోవద్దని కోరారు. అత్యవసర సమయంలో 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఎస్ఐ లింబాద్రి, షీ టీం ఎస్ఐ సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

'ప్రజాపాలన'కు బారులు

- వివిధ సమస్యలతో తప్పని నిరీక్షణ

దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు

దస్తురాబాద్,మార్చి 19: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన కౌంటర్ వద్ద మంగళవారం ప్రజలు బారులు తీరారు. మంగళవారం రోజుకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఉన్నతాధికారులు నిలిపివేశారు. కాగా ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఒక్క రోజు ముందుగా ఇచ్చిన టోకెన్లు జారీ చేసిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తరువాత ప్రజాపాలన దరఖాస్తులను అర్హుల నుంచి స్వీకరిస్తామని ఎంపీడీవో రమేశ్ తెలిపారు. కాగా ప్రజాపాలన దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. ఓటీపీ రాక అక్కడే నిరీక్షించాల్సి వచ్చింది. మహాలక్ష్మి పథకం కోసం సంబంధిత గ్యాస్ కంపెనీ కార్యాలయానికి వెళ్లి అక్కడ వివరాలను నమోదు చేసుకొని, మళ్లీ ఎంపీడీవో కార్యాలయానికి రావడానికి ఇబ్బందులు పడ్డారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, మార్చి 19: పట్టణ ప్రజలకు తాగునీటి ఇక్కట్లు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ గంజ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న మరమ్మతులను మంగళవారం పరిశీలించారు. ప్రజలకు మరోసారి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, తదితరులున్నారు.

పరిశీలిస్తున్న చైర్మన్ ఈశ్వర్

శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవం

కుంటాల, మార్చి 19: మండల కేంద్రంలోని ప్రాచీన శ్రీకృష్ణ మందిరం యొక్క అష్టమ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. అభిషేకం, హారతి, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, విష్ణు సహస్ర నామం, భగవద్గీత పారాయణం, తదితర కార్యక్రమాలు జరిపారు. ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

ఎక్సైజ్ సూపరిండెంట్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, మార్చి 19: నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎంఏ రజాక్‌ను మంగళవారం మోకుదెబ్బ, గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలా గౌడ్, నగేశ్ గౌడ్, రాజేశ్వర్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

సర్టిఫికెట్ అందజేత

భైంసా, మార్చి 19: యువత, విద్యార్థుల్లో సామాజిక విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తూ, వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్న చౌహాన్ కృష్ణ మోటివేషనల్ ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్నారు. సికింద్రాబాద్‌లోని హోటల్ మినర్వా గ్రాండ్‌లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వర్ రావు, సినీ నటుడు ప్రదీప్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్కే చేతుల మీదుగా మంగళవారం ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నాడు. పలువురు ఆయనను అభినందించారు.